నేటి దినపత్రిక
# సూర్య
శనివారం
18 నవంబర్ 2023
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# రూ 142 కోట్లతో పులికాట్ సరస్సు అభివృద్ధి



- రూ 35 కోట్లతో కాళంగి నది పై బ్రిడ్జి నిర్మాణం
- సీఎం పర్యటనకు అపాచీ సమీపంలో స్థల పరిశీలన
- ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు.. పర్యవేక్షించిన ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు



**తడ, మేజర్ న్యూస్ :** సూళ్లూరుపేట సర్వతో ముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి వై జగన్మోహన్ రెడ్డి శ్రీకరం చుట్టారు. దీనిలో భాగంగా 142 కోట్లతో పులికాట్ సరస్సు పూడితీత పనులు, 35 కోట్లతో కాలంగి నది బ్రిడ్జి నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. ఈనెల 21వ తేదీన సీఎం జగన్ సూళ్లూరుపేట నియోజకవర్గం లోని తడ మండలానికి రానున్నారు. అపాచీ సమీపంలో స్థలాన్ని పరిశీలించారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని పులికాట్ సరస్సు ముఖ ద్వారాలు, పూడిక తీత పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అలాగే కాళంగినదిపై బ్రిడ్జి నిర్మాణం పనులకు కూడా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎంపీ గురుమూర్తి సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం స్థానిక టీవీ ఆర్ఆర్ కళ్యాణ మండపంలో కలెక్టర్ అధికారులతో సమీక్షించారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా సీఎం పర్యటన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు మేరుగ మురళి, కళ్యాణ్ చక్రవర్తి, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ రామ్ కుమార్, జెసికె బాలాజీ, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దుబ్బల శ్రీమంత్ రెడ్డి, పట్టణ వైసీపీ అధ్యక్షుడు కె. శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల రైతుల కలను సాకారం చేశాం

- ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేలా దుష్ప్రచారం
- మిడిమిడి జ్ఞానంతోనే సోమిరెడ్డి ఆరోపణలు
- రైతుల ప్రయోజనాలకు పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నాం
- రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ ) :** దశాబ్దాల రైతుల కలను సాకారం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 20,24,709 మంది పేద రైతులకు 35,44,866 ఎకరాలకు సంబంధించిన భూ పంపిణీ, భూ హక్కులు కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందని రాష్ట్ర రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం నెల్లూరు లోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి గోవర్ధన్ రెడ్డి, పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ, దున్నేవానిదే భూమి అనే నానుడిని నిజం చేస్తూ ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా అసైన్మెంట్, ఎస్సీ కార్పొరేషన్ భూములు, ఇనాం, చుక్కల భూములకు పట్టాల పంపిణీ, పేదలకు భూ పంపిణీ, భూ హక్కులు కల్పించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నూజివీడులో లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లాలో 5517 మందికి 6507 ఎకరాల భూమికి కొత్త అసైన్మెంట్ పట్టాలు, 20 ఏళ్లుగా అసైన్మెంట్ భూములని సాగు చేసుకుంటున్న 21415 రైతులకు 37836 ఎకరాల భూములకు, 1407 రైతులకు 2565 ఎకరాల చుక్కల భూములకు, భూ కొనుగోలు పథకానికి సంబంధించి 1446 మంది రైతులకు 971 ఎకరాల భూములకు, 48 మందికి 61 ఎకరాల ఇనాం భూములకు హక్కులు కల్పిస్తూ పట్టాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 6507 ఎకరాల భూములకు

మిగతా 2లో

# జనసేనతో కలిసే ఎన్నికలకు : దగ్గుబాటి పురందేశ్వరి



- ఏపీలో కుంభకోణాలపై కేంద్రం ఓ కన్నేసి ఉంచింది
- రాష్ట్రంలో కక్షపూరిత, విధ్వంసక రాజకీయాలు నడుస్తున్నాయి
- నెల్లూరులో మీడియాతో మాట్లాడిన పురందేశ్వరి

**నెల్లూరు, మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసి కక్ష పూరిత రాజకీయాలతో కాలం గడుపుతోందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తే ఇతర పార్టీలతో సంబంధాలు అంటగట్టడం దారుణమన్నారు. నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని కార్యక్రమాలకు కేంద్రమే నిధులిస్తోంది. వైసీపీ ప్రభుత్వం సొంతంగా చేస్తున్న పని ఒక్కటీ లేదు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నించడం విపక్షాల హక్కు. రాష్ట్రంలో గతుకుల రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పనులు చేసిన గుత్తేదారులకు బిల్లులు ఇవ్వడం లేదు. రోడ్ల పరిస్థితిపై సోషల్ మీడియాలో జోకులు వస్తున్నాయి. రైతులను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళ్తాయి. ఏపీలో కుంభకోణాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పురందేశ్వరి అన్నారు.వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళతాం : ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి నెల్లూరులో

మిగతా 2లో

# శ్రీ సాయి గణేష్ ట్రేడ్ ఎగ్జిబిషన్ ని ప్రారంభించిన షణ్ముగం.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక ఉదయగిరి సెంటర్ ఉదయగిరి రోడ్డులో ఉన్న పోలీస్ పెట్రోలు బంకు పక్కన పోలీస్ గ్రౌండ్లో శ్రీ సాయి గణేష్ ట్రేడ్ ఫెయిర్ అండర్ వాటర్ ఫిష్ ఎగ్జిబిషన్ను ప్రారంభించారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు శంముగం మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలోనూ ప్రజలు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా మరిన్ని చూడదగ్గ ఈవెంట్స్ ఉన్నాయని ఈ ఎగ్జిబిషను ప్రతిరోజు మధ్యాహ్నం మూడు గంటల నుండి రాత్రి పది గంటల వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఎగ్జిబిషన్లో మొట్టమొదటిసారిగా మనకు కావలి చరిత్రలో రంగురంగుల చేపల ప్రదర్శన ఉంటుందని, అలాగే ఎగ్జిబిషన్లో అండర్ వాటర్ టన్నుల్ అనేక రంగురంగుల చేపల మధ్య అద్భుతమైన అనుభూతి ని పొందుతారని చేపల మధ్యలో ఉన్న ఈ ఆహ్లాదకరమైనటువంటి రంగు రంగు చేపల మధ్యలో మనుషులు నడుచుకుంటూ పోతుంటే ఒక మధురమైన అనుభూతి కలుగుతుందని వారు తెలిపారు.

# జగనన్న ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట : ఎంపీపీ తూమాటి



**చేజర్ల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన చేజర్ల ప్రభుత్వాసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను చేజర్ల మండల పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆసుపత్రిలో జరిగే అభివృద్ధి పనులలో నాణ్యత పాటించి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆస్పత్రి సిబ్బంది కొంతమంది విధులు సరిగా నిర్వహించడం లేదని తన దృష్టికి వచ్చిందని, మరోసారి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ వైద్యానికి పెద్ద పేట వేశారని, అలాంటి ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేయకుండా ఉండాలని, వైద్యులు నాణ్యమైన సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, కాంట్రాక్టర్, ఆనంద్ రెడ్డి, పాల్గొన్నారు.

# సర్పంచ్ సమస్యలను పరిష్కరించండి

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**సర్పంచ్ సమస్యలను వెంటనే పరిష్కారించలంటూ తెదేపా సర్పంచ్ లు నిరసన వ్యక్తం చేసారు. మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మండల సాధారణ సర్వ సభ్య సమావేశం అనంతరం తెదేపా సర్పంచ్ లు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య మాట్లాడుతూ..సర్పంచ్ సమస్య లను వెంటనే పరిష్కరించాలని, దొంగలించబడ్డ మా సర్పంచ్ నిధులు 8680 కోట్ల రూపాయలు సిబిఐ ద్వారా దర్యాప్తు చేపించి మాకు తిరిగి ఇవ్వాలని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.అదేవిదంగా వాలంటీర్స్ ను సచివాలయం సిబ్బందిని గ్రామ పంచాయతీ లో విలీనం చేయాలని వారు తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ సంచి కృష్ణయ్య, నెలబల్లి సర్పంచ్ రోశయ్య,జీలపాటూరు సర్పంచ్ కందమూడి శివకుమార్, చింతపూడి సర్పంచ్ కలవకోలు మునేష్ తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతంగా ముగిసిన సమావేశం



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :-**మండలంలోని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. సురేష్ బాబు ఆధ్వర్యంలో మండల సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని సమస్యలను ఆయా శాఖ అధికారులు వాటిని గుర్తించి తక్షణమే వాటిని పరిష్కారించే విధంగా చర్యలు తీసుకొవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, వైస్ ఎంపిపి వెంకట రాఘవరెడ్డి, మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు జీసిస్ కన్వీనర్ రఘు నాయుడు, ఎల్లు మోహన్, అట్ల కృష్ణయ్య, అట్ల గోపాల్,రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## డక్కిలి లో ఉచిత కంటి వైద్య శిబిరం

**డక్కిలి మండలం మేజర్ న్యూస్.....** ఆదివారం 19 తేదీ డక్కిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు చాగాణం లలితమ్మ భాస్కర రావు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి సకారంతో కంటి చూపు, వ్యాధులతో బాధపడే వారికి ఉచిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ, కంటి ఆపరేషన్స్ జరిపిస్తామని ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ట్రస్ట్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలియజేశారు, సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 6302451781,7889311973,8179535626.

## వాడ వాడలా నాగులచవితి పండుగ వేడుకలు

### నాగేంద్రుని పుట్ట వద్ద పూజలు

### భక్తులతో నిండిన ఆలయాలు



**తడ మేజర్ న్యూస్ :**మండల పరిధిలోని శివాలయాలు నాగాలమ్మ పుట్టల వద్ద నాగుల చవితి వేడుకలతో శుక్రవారం భక్తుల రద్దీ తో కిటకిటలాడింది, నాగులచవితి పండుగను పురస్కరించుకొని ఆలయం లోని నాగేంద్ర స్వామి పుట్ట వద్ద భక్తులు బారులు తీరారు. ఆలయాల వద్ద ప్రత్యేక పుష్పాలంకారణాలు చేయించారు, తెల్లవారుజాము నుండి భక్తులు నాగుల పుట్ట వద్దకు చేరుకొని పుట్ట వద్ద పిండిదీపాలు పెట్టి కొబ్బరికాయలు కొట్టి పాలు,గ్రుడ్డు తో పాటు పూజ ద్రవ్యాలను పుట్టకు నైవేద్యంగా సమర్పించి పుట్ట చుట్టూ నూలు దారాలు చుట్టి ,నీరు పోస్తూ భక్తులు ప్రదక్షణలు చేసి పూజలు చేశారు, ఈ సందర్భముగా ఆలయం లోని అమ్మణ్ణి ని దర్శించి అభిషేక , అలంకార హారతులను భక్తులు అందుకోవడం జరిగింది.

# దశాబ్దాల రైతుల కలను సాకారం చేశాం

అసైన్మెంట్ పట్టాలు అందజేస్తుండగా, అత్యధికంగా సర్వేపల్లి లో 5023 ఎకరాల భూములకు పట్టాలను అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి అండగా వుంటూ రైతులు నష్టపోకుండా అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల వలన ఎన్.డి.ఆర్.ఎఫ్ మార్గదర్సకాలకు అనుగుణంగా 4 స్టేజీల్లో పరిశీలన చేసి డిజాస్టర్ మేనేజ్మెంట్ వారు రాష్ట్ర వ్యాప్తంగా 103 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందని మంత్రి తెలిపారు. కరువు మండలాల ప్రకటన విధానాన్ని మంత్రి వివరిస్తూ రాష్ట్రంలోని 679 మండలాల్లో వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా తోలి స్టేజిలో 447 మండలాలను ప్రతిపాదించగా, రెండవ స్టేజిలో పంట సాగు, వృక్ష సంపద దెబ్బతిన్న విధానం, తేమ శాతం, భూగర్భ జలాల పరిస్థితిని అంచనా వేసి 275 మండలాలను మూడవ స్టేజి పరిశీలనకు పంపడం జరిగిందన్నారు., మూడవ స్టేజీలో గ్రాండ్ ట్రూటింగ్ ప్రకారం 151 మండలాలను ప్రతిపాదించగా, 4వ స్టేజీలో చివరగా ఎన్.డి.ఆర్.ఎఫ్ మార్గదర్సకాలకు అనుగుణంగా డిజాస్టర్ మేనేజ్మెంట్ వారు 103 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినట్లు మంత్రి సవివరంగా వివరిస్తూ, విమర్శలు చేసేవారు కరువు మండలాల ప్రకటన విధానాన్ని తెలుసుకోవాలన్నారు. సోమిరెడ్డికి అవగాహన లేక మిడిమిడి జ్ఞానంతో విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలపాలని ఓ పచ్చ పత్రిక ప్రయత్నిస్తుందని ఆయన విమర్శలు గుప్పించారు రానున్న రోజుల్లో రైతుల అవసరాలను గుర్తించి వారి అండగా నిలవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియ ను పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, రైతులకు పంటల భీమా సదుపాయాన్ని కల్పించడం తో పాటు భీమా ప్రీమియం ను కూడా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తున్నట్లు మంత్రి తెలిపారు. నేడు రాష్ట్రంలో నెలకొనివున్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించిన యెడల వారికి అవసరమైన విత్తనాలు సరఫరా చేయుటకు సిద్దంగా వుందని, అలాగే రైతులకు అవసరమైన సాగు నీరు ఇచ్చేందుకు అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

## జనసేనతో కలిసే ఎన్నికలకు : దగ్గుబాటి పురందేశ్వరి

మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన పనులన్నీ కేంద్రం నిధులతోనే అని స్పష్టం చేశారు. పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడంలేదని ఆరోపించారు. రాష్ట్రంలో గతుకుల రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఏపీ రోడ్లపై సోషల్ మీడియాలో జోకులు వేసుకుంటున్నారని తెలిపారు. రైతులను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పురందేశ్వరి ఆరోపించారు. రాష్ట్రంలో కక్షపూరిత, విధ్వంస రాజకీయాలు నడుస్తున్నాయని అన్నారు. ఏపీలో కుంభకోణాలపై కేంద్ర ప్రత్యేక దృష్టి పెట్టిందని వెల్లడించారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళతాయని పురందేశ్వరి స్పష్టం చేశారు.

## ఓటు హక్కు పై విద్యార్థులకు అవగాహన

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల ప్రాంగణంలో కళాశాల విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చొప్ప రవీంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనేది వజ్రాయుధంగా పనిచేస్తుందని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకోవాలని ఆయన అన్నారు ఓటు ద్వారా స్వచ్ఛమైన ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు ఎన్నికలలో నిజాయితీపరులైన ప్రజాప్రతినిధులను ఈ ఓటు ద్వారా ఎన్నుకోగలమని కావున అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందాలన్నారు జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు విరివిగా సదస్సులు నిర్వహించి ఓటు హక్కు యొక్క ఆవశ్యకతను వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నామని ఆయన తెలిపారు 18 సంవత్సరాలు నిండిన వయోజనులందరూ తప్పనిసరిగా ఓట్లు నమోదు చేయించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జయంత్ రెడ్డి సిబ్బంది తదితరులు ఉన్నారు

## టిడిపి కార్యాలయంలో క్లస్టర్ సభ్యుల సమావేశం.



**కావలి మేజర్ న్యూస్** : కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం 2వ క్లస్టర్ ఇంచార్జ్ మరియు కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు ఆధ్వర్యంలో కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు క్లస్టర్ సభ్యులతో సమావేశం నిర్వహించడం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనిట్ ఇంచార్జ్ లు బొట్లగుంట శ్రీహరి నాయుడు, పోతుగంటి శ్రీకాంత్, ఆత్మకూరు నాగరాజు, ఇనగంటి అనిల్ మరియు బూత్ కన్వీనర్లు, వార్డు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ ఇన్చార్జ్ బ్రహ్మయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపుకి తమవంతుగా కృషి చేయాలని, బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని తెలియజేశారు.

## శివాలయంలో నాగేంద్రుడికి మహిళలు ప్రత్యేక పూజలు..



**సంగం. మేజర్ న్యూస్.** సంగం మండలం లో నాగుల చవితి సందర్భంగా పుట్టల వద్ద మహిళ భక్తులు ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ఉన్న పుట్టల వద్ద మహిళలు పుట్టలకు దారం చుట్టి పుట్టలో పాలు పోసి మొక్కుకున్నారు. సంగం శివాలయంలో భక్తులు నాగ శిలల వద్ద పూజలు చేశారు. నాగ శిలల చుట్టూ భక్తిశ్రద్ధలతో దారం కట్టి పాలు పోశారు. ఈ సందర్భంగా చల్లగా చూడాలని వేడుకున్నారు

## చలో నెల్లూరు బీసీ సంఘ నాయకులు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణం నెల్లూరు మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణమండపం నందు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం జరుగుచున్న కుల సంఘాలు, ప్రజా సంఘాలు, అఖిలపక్షాలతో కలిసి బీసీలకు ప్రభుత్వ నమ్మకద్రోహంపై ఐక్య పోరాటం పేరుతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గం నుండి బీసీ సంఘం నేతలు అధిక సంఖ్యలో కావలి నుండి నెల్లూరు కు బయలుదేరడం జరిగింది.

# తెదేపా నేత,మాజీ మండలాధ్యక్షులు ఉక్కు జనార్ధన్ సోదరుడు ఉక్కుముని చంద్రయ్య హఠాన్మరణం.



### పలువురు నివాళి,రేపు ఆరూరులో అంత్యక్రియలు.

**చిట్టమూరు మేజర్ న్యూస్** చిట్టమూరు మాజీ మండలాధ్యక్షులు స్వర్గీయ ఉక్కు జనార్ధన్ సోదరుడు, ఆరూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉక్కు ముని చంద్రయ్య గురువారం రాత్రి హఠాన్మరణం పొందారు. స్థానికులు,బంధువుల కథనం మేరకు గురువారం రాత్రి వరకు ఆరోగ్యంగా,చలాకీగా కుటుంబ సభ్యులతో గడిపిన ఆయన రాత్రి భోజన అనంతరం గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి అన్న ఉక్కు జనార్ధన్ కు తోడుగా ఆరూరు తెదేపాలో క్రియాశీలకంగా పనిచేసి,పార్టీ పటిష్టతలో ముని చంద్రయ్య ప్రత్యేక పాత్ర పోషించారు. పార్టీలకతీతంగా,చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరి అభిమాన (ముని చంద్రయ్య) చిన్నబ్బయ్యగా పేరు సంపాదించుకున్నారు. మండలంలోనే తెలుగుదేశం పార్టీకి కంచుకోట,చిరునామాగా ఉన్న ఆరూరులో దివంగత నేత ఉక్కు జనార్దన్ తరువాత ముని చంద్రయ్య మరణం తెలుగుదేశం పార్టీకి,ఉక్కు కుటుంబానికి తీరని లోటని పలువురన్నారు. శుక్రవారం గూడూరు మాజీ శాసనసభ్యులు,తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ పాశిం సునీల్ కుమార్,పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు,స్థానిక ఎంపిటిసి సభ్యురాలు ఆరూరు భార్గవి, తెలుగుదేశం పార్టీ నాయకులు వెదనపర్తి రాజగోపాల్ రెడ్డి, దువ్వూరు మస్తాన్ రెడ్డి, మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, నల్లారెడ్డి రాజేష్ రెడ్డి,ఆరూరు గిరి నాయుడు,గుండుబోయిన కస్తూరయ్య,కంటేపల్లి వెంకటరమణయ్య (దేవుడు), గిల్లయ్య,ఏడుకొండలు, సుబ్రమణ్యం,ఉక్కు మురళి, ముత్తు రాజా,బల్లి ఉదయ్ పలువురు నాయకులు ముని చంద్రయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన మృతికి ప్రగాఢ సంతాపం,కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ముని చంద్రయ్య అంత్యక్రియలు నేడు శనివారం ఉదయం 10 గంటలకు ఆరూరులో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం...



### గురు స్వామి.పోలయ్య స్వామి..

**సంగం. మేజర్ న్యూస్.** సంగం లోని స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారణ లో ఉన్న అయ్యప్ప స్వాములకు గురుస్వామి పోలయ్య స్వామి అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పలువురు దాతల సహకారంతో జరుగుతున్న ఈ అన్నదాన కార్యక్రమంలో సంగం తో పాటు చుట్టుపక్కల గ్రామాల అయ్యప్ప స్వాములు పాల్గొని పూజలు నిర్వహించి బిక్ష చేస్తున్నారు. అయ్యప్ప స్వాములకు ఈ అన్నదాన కార్యక్రమం నెలరోజులపాటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగాకవిసమ్మేళనాలు

వింజమూరు మేజర్ న్యూస్ గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా శుక్రవారం కవిసమ్మేళనాలు, రచయితల సందేశాలు, సెమినార్లు స్థానిక వింజమూరు గ్రంథాలయంలో సందేశం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు ఉపాధ్యాయులు మరియు సినీ గేయ రచయిత కుంభగిరి రామయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల వలన విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని విజ్ఞాన భాండాగారుగా గ్రంథాలయాలు ఉన్నాయన్నారు విద్యార్థులు ఈ గ్రంథాలయాలను సద్వినియోగపరచుకొని ఉత్తమ జ్ఞానాన్ని అందుకునే అవకాశాన్ని పొందాలన్నారు సరస్వతీ నిలయాలుగా వెలుగొందుతున్న గ్రంథాలయాలు అనేకమైనటువంటి విశిష్టమైన పుస్తక రాజములు మనకు అందుబాటులోనే ఉన్నాయని అందులోని విజ్ఞానాన్ని ఆస్వాదించే ఉత్తమ విద్యను పొంది ఉన్నత స్థానంలో



ఉండేందుకు ఈ గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలన్నారు ఎందరో మేధావులు మైళ్ళ కొలది దూరం కాలినడకన వెళ్లి గ్రంథాలయాల్లో కూర్చుని గ్రంథాల నుండి తిరగేసి తమకు అవసరమైన విజ్ఞానాన్ని పొంది మేధావులయ్యారన్నారు వారిని ఆదర్శంగా తీసుకుని ఇప్పటి విద్యార్థులందరూ ఆ విధంగా తయారు కావాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జ్యోతి కొండయ్య విద్యార్థులు తదితరులు ఉన్నారు

**IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE R.R. DISTRICT, AT L.B. NAGAR**

O.P.NO. 28 OF 2023

BETWEEN:

NAGIREDDY RAVI KUMAR & OTHERS .. PETITIONERS

AND

1. The Chief Post Master General Andhra Pradesh Circle Vijayawada, Krishna District, A.P. 520013 And others ...Respondents

To

1. The Chief Post Master General Andhra Pradesh Circle Vijayawada, Krishna District, A.P. 520013
2. The Postal Superintendent Guduru Division, Nellore District, A.P. 524101
3. The Post Master Guduru HO, Nellore Dist. 524101
4. All concerned ..RESPONDENTS

Please take notice that the Petitioners have filed the above case, to declare them as successors of Late Smt. Nagireddy Aruna & Late Smt. V.Indiramma and issue succession certificate to them for the purpose of schedule in the name of Late Smt. Nagireddy Aruna & Late Smt. V.Indiramma. Any persons having any objections to the above claim they are directed to appear before the Hon'ble court on 28-11-2023 at 10.30 a.m., by person or through Advocate and may file objections if any, failing which matter may be decided basing on the available records.

(BY ORDER OF THE COURT)

**T.R. KOTESWARA RAO**
Advocate, Plot No.30 P, Road No.5, Chaitanya Hills, Meerpet, Hyderabad - 500 097
Cell: 9849493042

## తెలుగురైతు "మద్దినేని"కి అధిష్టాన అభినందనపత్రం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీలో సీనియర్‌గా ఉంటూ జిల్లా తెలుగురైతు కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ఆత్మకూరు మండలం మహిమలూరుకు చెందిన మద్దినేని నారాయణకు పార్టీ అధిష్టానం ఆయన సేవలను గుర్తించి అభినందనపత్రం పంపారు. మద్దినేని నారాయణ సేవలను ప్రశంశిస్తూ తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి, టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌బాబులు ఈ అభినందనలేఖను బహూకరించారు.



నారాయణ అనాదిగా తెలుగుదేశంలో ఉంటూ గ్రామటిడిపి కమిటి అధ్యక్షుడుగా, మండల కమిటీ కార్యవర్గ సభ్యులుగా, బిసినాయకుడుగా వ్యవహరించి ఏడాదిన్నరగా జిల్లా తెలుగురైతు కార్యదర్శిగా నియమితులై కొనసాగుతున్నారు. గతంలో ఆయన పార్టీ సభ్యత్వాలనమోదు, పార్టీ కార్యక్రమాల నిర్వహణలో అత్యంత చురుగ్గా వ్యవహరిస్తూ జిల్లా, నియోజకవర్గ నాయకుల ప్రశంశలందుకున్నారు. కాగా "మనటిడిపియాప్'8ను వినియోగించడంలో డిజిటల్‌సైనికుడుగా వ్యవహరిస్తూ ప్రతిరోజూ పార్టీ కార్యకలాపాలు, రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు యాప్‌ద్వారా చేరవేయడంలో నారాయణ 10వేల పాయింట్లు సాధించారని అధిస్టానం గుర్తించింది. నారాయణ పలువురికి ఆదర్శంగా నిలిచారని అధిష్టానం కొనియాడుతూ అభినందనలేఖ ద్వారా కొనియాడారు. యాప్ ద్వారా గొప్పమార్పుకు తనవంతుగా చురుగ్గా వ్యవహరించిన, పార్టీకోసం శ్రద్ధతో వ్యవహరించిన నారాయణను చంద్రబాబునాయుడు, లోకేష్‌బాబులు అభినందించారు. అభినందనపత్రం అందుకున్న నారాయణను ఆత్మకూరు నియోజకవర్గం, ఆత్మకూరు మండలం, ఆత్మకూరు మున్సిపల్‌కు చెందిన పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందించారు.

## ఆత్మకూరు బిజెపి కన్వీనర్‌గా మల్లికార్జున్‌రెడ్డి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్‌గా కంది మల్లికార్జునరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు అధిష్టానం నుండి ఆయనకు నియామకపత్రం అందజేశారు. మర్రిపాడు మండలం రాంపల్లికి చెందిన మల్లికార్జున్‌రెడ్డి పార్టీలో సీనియర్ కాగా ఆయన మర్రిపాడు మండల బిజెపి అధ్యక్షుడుగా కొనసాగుతూ అత్యంత చురుగ్గా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తుండేవారు. గుర్తించిన అధిష్టానం మల్లికార్జున్‌రెడ్డిని నియోజకవర్గ పార్టీ కన్వీనర్‌గా నియమించారు. ఎన్నికలు జరుగనున్న సమయంలో ఆయన పార్టీ బలోపేతానికి శ్రద్ధగా, పట్టుదలగా కృషిచేయగలరని భావించిన అధిష్టానం ఈనిర్ణయం తీసుకొంది. నియోజకవర్గ బిజెపి కన్వీనర్‌గా నియమితులైన మల్లికార్జున్‌రెడ్డిని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందించారు. సీనియర్ బిజెపిజి నాయకులు, ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, అఖిలభారతపొగాకేబోర్డు మాజీ వైస్‌చైర్మెన్ చెరుకూరు రమణయ్యనాయుడు, సీనియర్ నాయకులు, ఇప్పటివరకు నియోజకవర్గ కన్వీనర్‌గా కొనసాగిన కరటంపాటి సుధాకర్, పార్టీ సీనియర్ నాయకుడు బత్తల కృష్ణయ్య, ఆత్మకూరు పట్టణ బిజెపి అధ్యక్షుడు కాటా మహేశ్వరరెడ్డి, నియోజకవర్గంలోని పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మల్లికార్జున్‌రెడ్డిని అభినందించారు.

# భక్తిశ్రద్ధలతో నాగులచవితి పండుగ







### పుట్టలవద్ద ప్రత్యేక పూజలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో, మండలంలోని అన్నిగ్రామాల్లో శుక్రవారం నాగులచవితి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రాత:కాలంలోనే మహిళలు నాగులపుట్టలవద్ద ఉపవాసదీక్షబూనారు. మహిళలు నోములు,వ్రతములతో మధ్యాహ్నం పుట్టల వద్దకెళ్ళి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. కొలగానిసత్రం ప్రాంతంలోని నాగార్పమ్మ విగ్రహం వద్ద గురువారంనుండి విద్యుద్దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. స్థానిక ప్రియదర్శినినగర్, ఎల్ఆర్‌పల్లి, నాగేంద్రపురం, పంటవీధిఏరియా తదితర ప్రాంతాల్లో పుట్టల వద్ద అలంకరించారు. ఉదయాన్నే నాగార్పమ్మ విగ్రహం, పుట్టలవద్ద మహిళలు ఉపవాసదీక్షలు బూని మధ్యాహ్నం అక్కడకుచేరుకొని సజ్జలు,చలిమిడిల నైవేద్యాలను నాగదేవతకు సమర్పించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నాగులచవితి ఉపవాసాలుండి నోములు,వ్రతాలతో పండుగను జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని పుట్టల వద్ద నాగేంద్రునికి నైవేద్యాలు సమర్పించారు. కొందరు భక్తులు మధ్యాహ్నంతోనే ఉపవాసదీక్ష విరమించగా మరికొందరు ఆనవాయితీప్రకారం శనివారం ఉదయం నైవేద్యాలు సమర్పించి ఉపవాసదీక్షలను విరమించనున్నారు. నాగార్పమ్మ విగ్రహం, పుట్టల వద్ద శుక్రవారం నాగులచవితి పర్వదిన పూజలతో కోలాహలంగా కన్పించింది.

## .గ్రంధాలయ ఉద్యమనేతలకు ఘననివాళులు

### పుస్తకప్రదర్శన

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయవారోత్సవాల్లో భాగంగా గురువారం గ్రంధాలయ ఉద్యమనేతలకు ఘననివాళులర్పించారు. లైబ్రేరియన్ ఓంకారం శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో గ్రంధాలయ ఉద్యమ పితామహులు అయ్యంకి వెంకటరమణయ్య, గ్రంధాలయ శాస్త్ర పితామహులు ఎస్.ఆర్.రంగనాధన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారిని స్మరించుకున్నారు. అనంతరం ఈసందర్భంగా పెద్ద ఎత్తున పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. అతిధులు గ్రంధాలయ ప్రయోజనాలు, ఆవశ్యకత తదితర అంశాలగురించి వివరించారు. ఈకార్యక్రమంలో అతిధులుగా విశ్రాంత గ్రంధబాంఢాగారి ఏ.గోవిందరెడ్డి, వందూరుగుంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తార్‌సాహెబ్, వెస్ట్ పాఠశాల ఉపాధ్యాయుడు ఎం.గంగాధరం, గాయత్రిస్కూల్ కరస్పాండెంట్ కోటేశ్వరరెడ్డి, లెక్చరర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మేధాస్కూల్, గాయత్రిస్కూల్, వెస్ట్‌స్కూల్,



వందూరుగుంట స్కూల్‌లకు చెందిన 100మంది విద్యార్థులు పుస్తకప్రదర్శనలో పరిశీలించి పఠనం గావించారు. ఈకార్యక్రమంలో గ్రంధాలయ రికార్డ్‌అసిస్టెంట్ ఎల్.తనూజ, పలువురు ఉపాధ్యాయులు, గ్రంధాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## సిడిపివో జైనకుమారి పార్థివదేహానికి ఐసిడిఎస్ సిబ్బంది నివాళులు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో జి.జైనకుమారి మృతదేహాన్ని స్తానిక ఐసిడిఎస్ సిబ్బంది సందర్శించి ఘననివాళులర్పించారు. జైనకుమారి అనారోగ్యానికి గురై నెలరోజులుగా చెన్నైలో చికిత్స పొందుతూ గురువారం మరణించడం, సమాచారం అందగానే దిగ్భ్రాంతికి గురైన ఐసిడిఎస్ సూపర్‌వైర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తమ కార్యాలయంలో జైనకుమారి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించడం తెల్సిందే కాగా మృతదేహాన్ని గురువారం అర్ధరాత్రి బుచ్చిరెడ్డిపాళెంలోని ఆమె నివాసానికి చేర్చారు. శుక్రవారం ఆత్మకూరు ఐజిడిఎస్ ఏసిడిపివో పి.సునీలత, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు అక్కడకు చేరుకొని మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జైనకుమారి మృతి అత్యంత విచారకరమని, ఆమె మరణం తమను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని వారు పేర్కొన్నారు. జైనకుమారి ఆత్మకు శాంతి చేకూరాలని, స్వర్గలోకప్రాప్తి లభించాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ ఏసిడిపివో సునీలతతోపాటు సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, ఎన్.కేశవనారాయణమ్మ, విజయలక్ష్మి, ఎన్.నాగేశ్వరి, కస్తూరి, కార్యాలయ సిబ్బంది రమేష్, కరీమా,అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టుకమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, యూనియన్ నాయకులు, ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు జైనకుమారి మృతదేహానికి పూలమాలలు వేసి అశ్రునయనాలతో నివాళులర్పించారు.

## నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట సూర్య మేజర్ న్యూస్**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సన్మానించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూళ్లూరుపేట పర్యటన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న సభాస్థులని పరిశీలించేందుకు శుక్రవారం రామ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కార్యాలయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.అలాగే నాయుడుపేట మండల వైసీపీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,ఏఎంసి చైర్మన్ తమ్మిరెడ్డి జనార్దన్ రెడ్డి,వైసిపి తిరుపతి జిల్లా కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్, ఓజిలి మండలం వైసీపీ కన్వీనర్ పాదర్తి హరినాద్ రెడ్డి,మాజీ ఏఎంసి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, త్రిలోక్ రెడ్డి లు రామ్ కుమార్ రెడ్డికి శాలువాలు కప్పి సన్మానించారు.

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి



**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట సూర్య మేజర్ న్యూస్** రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యతో కలిసి నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి శుక్రవారం సూళ్లూరుపేటలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలించేందుకు సూళ్లూరుపేటకు వచ్చిన మంత్రి పెద్దిరెడ్డిని ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పూజలు.



**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం లో నాగుల చవితి సందర్భంగా భక్తులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని శ్రీ నాగేంద్రుడి శిలలకు పాలాభిషేకాలు చేశారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మరోవైపు నగరంలోని పలు ప్రాంతాల్లో పుట్టల వద్ద భక్తులతో కోలాహల వాతావరణం నెలకొంది.

# జగనన్న విద్యా దీవెన నూతన విధానంతో విద్యార్థులకు ఇబ్బందులు-ఎబివిపి



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** జగనన్న విద్యా దీవెన నూతన విధానం అమలు వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలుగుతందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయుడుపేట శాఖ బాగ్ కన్వీనర్ తడుకు చందు ఆరోపించారు. శుక్రవారం ఎబివిపి నాయకులు నాయుడుపేట గడియారం సెంటర్ నుండి ఎం ఆర్ ఓ కార్యాలయం వరకు సుమారు 200 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి,ఎం ఆర్ ఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కోమలి దేవికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బాగ్ కన్వీనర్ తడుకు చందు మాట్లాడుతూ జగనన్న విద్యా దీవెన నిధులు మంజూరు కావాలి అంటే విద్యార్థులు తన తల్లితండ్రులతో కలిసి జీరో అకౌంట్ ఓపెన్ చేయాలనే ప్రక్రియను తీసుకు రావడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.దూర ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థులు అకౌంట్ ఓపెన్ చేసుకోవాలి అంటే కష్టం కనుక విద్యదీవెన పాత పద్దతినే కొనసాగించాలన్నారు.లేని పక్షంలో ఎబివిపి భవిషత్తులో తీవ్ర ఆందోళనా కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు,నగర మహిళకార్యదర్శి మహేశ్వరి,నగర కార్యదర్శి కిరణ్,ప్రణయ్ శివకుమార్,కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.1.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన-సిటీ ఎమ్మెల్యే అనిల్.



**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని 48వ డివిజన్ పొర్లుకట్ట ప్రాంతంలో రూ.1.50 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు, డ్రెయిన్‌లకు సంబంధించిన పనులకు నగర శాసనసభ్యులు డాక్టరు పి.అనీల్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ పొర్లుకట్ట ప్రాంతంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించినప్పుడు రోడ్డు, డ్రెయిన్‌లు లేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారని, ఈ నేపథ్యంలో రోడ్డు, డ్రెయిన్ల పనులకు సంబంధించి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని, నగర నియోజకవర్గంలో ఎక్కడెక్కడ పెండింగ్ పనులు వున్నాయో అన్నింటినీ పూర్తి చేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండి.ఖలీల్‌అహ్మద్, మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షులు, స్థానిక డివిజన్ ఇన్‌ఛార్జి షేక్ సిద్ధిక్, వైఎస్ఆర్‌సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## బిట్రగుంట రైల్వే యార్డును పరిశీలించిన విజయవాడ డివిజనల్ సీనియర్ డి.



**బిట్రగుంట మేజర్ న్యూస్:-** బిట్రగుంట రైల్వే యార్డును విజయవాడ డివిజనల్ సీనియర్ డి పరిశీలించారు. బిట్రగుంట రైల్వే యార్డులో యాడ్ రైట్ చెకింగ్ ఫెసిలిటీ కోసం అదనంగా మరొక ట్రాక్ ను ఏర్పాటు చేసేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ఆదేశాల మేరకు గజ శక్తి శాఖ సమన్వయంతో పరిశీలించారు. ఎగువ దిగువ మార్గంలో వెళ్లే గూడ్స్ రైళ్లను తనిఖీ చేసేందుకు సుమారు 12 కోట్ల రూపాయలతో అదనంగా మరొక ట్రాక్ ను ఏర్పాటు చేయనున్నట్లు రైలు అధికారులు చెప్పారు. వీరితోపాటు గజ శక్తి శాఖ డి.ఈ శోభన్ బాబు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గంగమ్మతల్లికి పూజా కార్యక్రమంలో ఎంపీపీ



**చేజర్ల,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన చేజర్ల గ్రామంలో కొలువై ఉన్న గంగమ్మ తల్లి జాతర సందర్భంగా మండల ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ గంగమ్మ తల్లి జాతర ఆదివారం పొంగళ్ళు కార్యక్రమంతో ముగియనుంది. కార్యక్రమంలో పెద్దకాపు ఆనంద రెడ్డి మరియు కార్యనిర్వాహకులు ఉడత పుల్లయ్య, రాధా కృష్ణ, వెంకటేశ్వర్లు, నరసయ్య, శీనయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీపై ఆర్డిఓ పరిశీలన

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం పాతాళ పల్లి గ్రామానికి ఆర్డిఓ మధులత శుక్రవారం విచ్చేశారు. ప్రభుత్వ రీ సర్వేలో తమ పొలం తగ్గడంపై స్పందన కార్యక్రమంలో కలెక్టర్కు రైతులు అర్జితో విన్నవించారు. నేపథ్యంలో ఆర్డీవో గ్రామానికి విచ్చేసి భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. భూమి తమకు తగ్గిందని ఫిర్యాదు చేసిన వారితోపాటు ప్రక్క పొలం వారిని పిలిపించి రెవెన్యూ సిబ్బందితో కొలతలు వేయించి హద్దులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వరీ సర్వే లో ఎక్కువ శాతం భూమి తగ్గుదల వచ్చిందన్న ఫిర్యాదు లు ఎక్కువ అయ్యాయని వాటి పరిష్కరణకు సత్వరమే చర్యలు తీసుకోవాలని అవసరమైతే మరల సర్వే చేయాలని ఆమె రెవెన్యూ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో సుభాషిని, వీఆర్వో ఉదయగిరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## వైఎస్సార్ నగదు భీమా అందజేసిన ఎంపిపి



**చేజర్ల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన చేజర్ల సచివాలయం పరిధిలో ఇటీవల తుమ్మల ప్రసన్న గుండె పోటుతో మరణించడం జరిగింది. ఆమె తరపున తుమ్మల యల్లమ్మకు వైఎస్సార్ నగదు భీమా రూ10 వేలు మండల ఎంపిపి తూమాటి విజయభాస్కర్ రెడ్డి శుక్రవారం అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పంచాయితీ సంక్షేమ సహాయకులు, తదతరులు పాల్గొన్నారు.

## వాకాడు మండలం వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలంలోని వాలంటీర్లకు మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎంపీడీవో తోట గోపీనాథ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రెండు అంశాలపై వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.క్యాస్ట్ సెన్సస్ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాల గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వాకాడు ఎంఈఓ నసీమాలి వాకాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు పి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి సభకు తరలిన వింజమూరు బిజెపి నేతలు

**వింజమూరు మేజర్ న్యూస్** బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి నేతృత్వంలో నెల్లూరులో కస్తూర్బా గార్డెన్స్ లో నిర్వహించిన బిజెపి ముఖ్య సమావేశానికి ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జి కదిరి వెంకట రంగారావు ఆధ్వర్యంలో ప్రతి మండలం నుండి బిజెపి నాయకులు శక్తి కేంద్రాల ఇన్చార్జిలు సభ్యులు వాహనాలలో తరలి వెళ్లారు ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తొలిసారిగా నెల్లూరులో అధ్యక్ష హోదాలో నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమానికి నియోజకవర్గము నుండి పెద్ద ఎత్తున బిజెపి ముఖ్య నేతలు కార్యకర్తలను తీసుకెళ్తున్నట్లు ఆయన తెలిపారు రానున్న 2024 ఎన్నికలలో ఉదయగిరి నియోజకవర్గంలో బిజెపి విజయ దంక మోగించేందుకు దిశ నిర్దేశం చేయనుందని ఆయన తెలిపారు

# వ్యవసాయ భూమి హక్కు పత్రాల పంపిణీని ప్రారంభించిన మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి..



**పొదలకూరు మేజర్ న్యూస్..**నెల్లూరు జిల్లాకు సంబంధించి వ్యవసాయ భూమి హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. పొదలకూరు పట్టణంలోని పివిఎన్ ఫంక్షన్ హాల్ (ద్వారకామాయి) లో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, రైతులకు భూమి హక్కు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దశాబ్దాల రైతుల కలను సాకారం చేస్తూ, కోట్లాది రూపాయల విలువైన భూములకు సంపూర్ణ హక్కులు కల్పించి పట్టాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు.

పొదలకూరు మండలానికి సంబంధించి 4372 మంది లబ్ధిదారులకు 6819 ఎకరాల భూములకు శాశ్వత హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారంగా భూములను పంపిణీ చేసి, రైతుల మధ్య విభేదాలు సృష్టించారని, తమ ప్రభుత్వ హయాంలో పార్టీలకతీతంగా అర్హత గల పేద రైతులందరికీ భూములను పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల 24 వేల 709 కుటుంబాలకు ఈ పట్టాలను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో 5517 మందికి 6507 ఎకరాల భూమికి కొత్త అసైన్మెంట్ పట్టాలు, 20 ఏళ్లుగా అసైన్మెంట్ భూములని సాగు చేసుకుంటున్న 21415 రైతులకు 37863 ఎకరాల భూములకు, 1407 రైతులకు 2565 ఎకరాల చుక్కల భూములకు, భూ కొనుగోలు పథకానికి సంబంధించి 1446 మంది రైతులకు 971 ఎకరాల భూములకు, 61 ఎకరాల ఇనాం భూములకు హక్కులు కల్పిస్తూ పట్టాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 6507 ఎకరాల భూములకు అసైన్మెంట్ పట్టాలు అందజేస్తుండగా, అత్యధికంగా 80 శాతం సర్వేపల్లి లో 5023 ఎకరాల భూములకు పట్టాలను అందిస్తున్నట్లు చెప్పారు. రేపటి నుంచి మండలాల్లో పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియ అని మంత్రి చెప్పారు. భూములు సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు సంపూర్ణ హక్కు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం గా వివరించారు. రైతుల చిరకాల కోరిక నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాల చుక్కల భూముల సమస్యకు ఒకే ఒక్క జీవోతో పరిష్కారం చూపిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. సుమారు వందేళ్ళ అనంతరం రాష్ట్రంలో భూముల రీ సర్వే జరుగుతుందని, రైతుల భూములకు ఖచ్చితమైన హద్దులు చూపించి, శాశ్వతంగా వివాదాలు లేని భూమిని రైతులుగా అందించడమే లక్ష్యంగా భూముల రీ సర్వేకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. రీసర్వేలో ఎక్కడైనా పొరపాటు జరిగితే వెంటనే సరిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతి అడుగులోనూ అన్నదాతకు మేలు చేసే కార్యక్రమాలే చేపడుతున్నట్లు వివరించారు. రైతులకు పట్టాలు అందించేందుకు ఎంతో కృషి చేసిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ, తాసిల్దార్లు, రెవెన్యూ అధికారులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. పట్టాలు పొందిన రైతులందరూ అధికారులకు ధన్యవాదాలు తెలపాలరు.జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణ న్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 25వేల మంది రైతులకు వివిధ భూములకు సంబంధించి హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి రైతుకు పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు. జిల్లాలో సుమారు 4వేల కోట్ల విలువైన భూములకు హక్కులు కల్పించి, రైతులకు స్థిరాస్తిగా అందజేసినట్లు చెప్పారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, రుణాలు అందించడమే కాకుండా రెవెన్యూపరంగా అన్ని సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇంకా 6వేలమందికి అసైన్మెంట్ పట్టాలు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటికే జిల్లాలో 46 వేల చుక్కల భూములకు పట్టాలు మంజూరు చేశామని, ప్రస్తుతం మరో 2500 ఎకరాల భూములను 22ఎ జాబితా నుంచి తొలగిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో అర్హత గల రైతులందరికీ హక్కులు కల్పిస్తున్నట్లు చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, ఆర్డిఓ మలోల, తాసిల్దార్ వీర వసంత కుమార్, ఎంపీడీవో నగేష్ కుమారి, మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు, రైతులు పాల్గొన్నారు.

## ఆశ్వీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా బొల్లినేని

## నియోజకవర్గంలో పసుపు జెండా ఎగురేస్తాం

### - రాష్ట్రాభివృద్ధి జరగాలంటే బాబు రావాలి

### - బొల్లినేని వెంకట రామారావు



**కొండాపురం మేజర్ న్యూస్** ఆశ్వీర్వదించండి గతం కంటే మరింత అభివృద్ధి చేస్తానని మాజీ శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు శుక్రవారం మండల కేంద్రమైన కొండాపురంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీకి కార్యక్రమంలో అన్నారుతెలుగుదేశం ప్రభుత్వ హయంలోనే కొండాపురం అభివృద్ధి జరిగిందన్నారు. దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన కామధేను ప్రాజెక్ట్, జూనియర్ కాలేజి, గ్రామాల్లో సి.సి రోడ్లు, లింకు రోడ్లు ఇలా వందల కోట్ల రూపాయలతో మండల అభివృద్ధికి తోడ్పాటు అందించామన్నారు. గతం కంటే మరింత అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు.రాష్ట్రాభివృద్ధి జరగాలంటే బాబు రావాలసిన అవసరం ఉందన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు పంచుతూ... టీడీపీ చేపట్టనున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షుణ్ణంగా వివరించారు. ఏ ఇంటింటికి వెళ్లిన ఈ దఫా మన టీడీపీ ప్రభుత్వం ఖచ్చితంగా వస్తుందని ప్రజలు ఆశీర్వదిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా మహానాడులో చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టో ప్రజారంజకంగా ఉందని ప్రజలు చెబుతున్నారన్నారు. టీడీపీ పూర్తి మ్యానిఫెస్టో ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటుండగా అనివార్యకారణాల వల్ల చంద్రబాబు అరెస్ట్ కావడంతో వాయిదా పడిందని తెలిపారు. వచ్చే నెలలో టీడీపీ ఎన్నికల పూర్తి మ్యానిఫెస్టోతో ప్రజల్లోకి వెళ్లడం జరుగుతుందన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని తెలిపారు. విజన్ ఉన్న నాయకుడు కాబట్టి ఐటి రంగాన్ని అభివృద్ధి చేసి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేశారని కొనియాడారు. చంద్రబాబును ఎన్ని ఇబ్బందులు పెట్టినా... ప్రజల ఆశీస్సులతో ఖచ్చితంగా 2024 ఎన్నికల్లో టీడీపీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించబోతుందని ఘంటాపథంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మామిళ్లపల్లి ఓంకార్, క్లస్టర్ ఇంచార్జీ చెరుకూరి వెంకటాద్రి నాయుడు, పార్లమెంట్ అధికార ప్రతినిధి యారం క్రిష్ణయ్య, పోలినేనీ రమేష్, కొమ్మి కొండలరావు, చిట్టాబత్తిన బాలయ్య, చాగంటి కృష్ణ, నియోజకవర్గ తెలుగు రైతు కార్యదర్శి నర్రా చెంచునాయుడు నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి నారా నారాయణ మండల సర్పంచి బద్దిపూడి మాచర్ల ఉప సర్పంచ్ వేముల పార్టీ మణికుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిమోతిదితరుల పాల్గొన్నారు.

## సర్వేలు నూరుశాతం పూర్తిచేయాలి



**ఉదయగిరిమేజర్ న్యూస్** గ్రామ సచివాలయ పరిధిలోని వలంటీర్లకు కేటాయించే సర్వేలను సకాలంలో నూరుశాతం చేపట్టి లక్ష్యాన్ని సాధించాలని ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ పేర్కొన్నారు. ఆమె శుక్ర వారం మండలం లోని వెంగళరావునగర్ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులు పరిశీలించి సిబ్బందికి సూచనలందించారు. అనంతరం మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులోవుండి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. సిబ్బంది నూరుశాతం బయోమెట్రిక్ హాజరు వేయాలన్నారు. ఉదయం 10.30 నుండి సాయంత్రం 5గంటలవరకు సచివాలయంలో సిబ్బంది అందు బాటులో వుండాలన్నారు. విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్య క్రమంలో సచివాలయ కార్యదర్శి హీనా, వెల్ఫేర్ సహాయకులు మమత పాల్గొన్నరు.

## ఏఎస్ పేట ఇన్చార్జి తహసీల్దారుగా సతీష్ కుమార్



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట మండల ఇన్చార్జి తాసిల్దార్ గా కె సతీష్ కుమార్ శుక్రవారంబాధ్యతలు చేపట్టారు. మండలంలోరీ సర్వే డిప్యూటీ తాసిల్దారుగా పనిచేస్తున్న సతీష్ కుమార్ ను ఉన్నతాధికారులు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఇన్చార్జ్ తహసీల్దారుగా నియమించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న హనుక్ బాబు సెలవు పై వెళ్లడంతో ఆయన స్థానంలో సతీష్ కుమార్ ను ఇన్చార్జ్ తాసిల్దారుగా ఉన్నతాధికారులు నియమించారు. బాధ్యత స్వీకరణ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల ప్రజలకు రెవిన్యూ పరంగా మరింత మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తానన్నారు. ఇన్చార్జ్ తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన సతీష్ కుమార్,ను అర్.ఐ,రవితేజ, రెవిన్యూ సిబ్బంది అభినందించారు

## ఘనంగా నాగుల చవితి పర్వదిన వేడుకలు



**ఉదయగిరిమేజర్ న్యూస్.**నాగుల చవితి పర్వదిన వేడుకలను మండలం లోని పలుగ్రామాల్లో మహిళలు శుక్ర వారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఉదయం గ్రామసమీపాల్లోని పుట్టల వద్దకు వెళ్ళి పాలుపోసి, దారాలు చుట్టిమొక్కులు తీర్చుకున్నారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏ ఎస్ పేట మండలంలోని వివిధ గ్రామాల్లో నాగుల చవితి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో శుక్రవారం జరుపుకున్నారు ఈ సందర్భంగా ఏఎస్ పేట లోని బస్టాండ్ సమీపంలో ఉన్న పుట్ట వద్దకు మహిళలు అధిక సంఖ్యలో వెళ్లారు ఉదయం నుండి మహిళలు ఉపవాసాలు ఉండి పుట్ట వద్దకు వెళ్లి పుట్టకు చుట్టూదారం కట్టి పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళలు పుట్టల వద్దకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు

# ఉదయగిరి ని జిల్లా చేస్తేనే అభివృద్ధి సాధ్యం



**ఉదయగిరి మేజర్ న్యూస్.** దశాబ్దాలుగా వివక్షకు గురవుతూ అభివృద్ధికి నోచుకోని ఉదయగిరిని జిల్లా కేంద్రంగా చేస్తేనే అన్ని రంగలో అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా సాధన సమితి అధ్యక్షులు డాక్టర్ వేణుగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణం లోని ప్రగతి జూనియర్ కళాశాలలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి జిల్లా సాదనతో కలిగే ప్రయోజనాలను యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పునరాలోచించి కడప, ప్రకాశం, నెల్లూరు జిల్లాలో మెట్ట మండలాలను కలుపుకొని ఉదయగిరి కేంద్రంగా జిల్లా చేయాలన్నారు. జిల్లా అవశ్యకతను విద్యార్థులు వాల్లఊరిలో ప్రజలకు వివరించి జిల్లా సాధనకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన లు నాయకులు దస్తగిరిఅహ్మద్, రామిరెడ్డి, ఖాదర్ బాషా , శివశంకర్, కళాశాల యాజమాన్యం మైనుద్దీన్, భాస్కర్ ఇరులు పాల్గొన్నారు.

## పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న. మాజీ ఎంపీపీ కావ్య కృష్ణారెడ్డి.





**కావలి మేజర్ న్యూస్:** జలదంకి మండలంలో శుక్రవారం ప్రముఖ పారిశ్రామికవేత్త మాజీ ఎంపీపీ కావ్య కృష్ణారెడ్డి పలు వివాహ మరియు నలుగు కార్యక్రమాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మండలం బ్రాహ్మణక్రాక అగ్రహారం గ్రామంలో ఉప్పలపాటి నాగభూషణం-పెంచలమ్మ కుమారుడు వివాహం సందర్భంగా వారి నివాసంలో నలుగు కార్యక్రమంలో పాల్గొని పెళ్లి కుమారుడు నాగేంద్ర ను ఆశీర్వదించినకావ్య క్రిష్ణారెడ్డి.
అదే గ్రామంలో వడ్లమూడి భాస్కర్-సులోచన కుమార్తె నలుగు కార్యక్రమంలో పాల్గొని పెళ్లి కుమార్తె నాగమణి ని ఆశీర్వదించిన కావ్య క్రిష్ణారెడ్డి. బ్రాహ్మణక్రాక అగ్రహారం గ్రామంలో టిడిపి నాయకులు స్వర్ణ కొండపనాయుడు-శ్రీ మాధవి కుమారుడు వివాహం సందర్భంగా వారి నివాసంలో నాలుగు కార్యక్రమంలో పాల్గొని పెళ్లి కుమారుడు మురళీకృష్ణ ను ఆశీర్వదించిన కావ్య క్రిష్ణారెడ్డి బ్రాహ్మణక్రాక అగ్రహారం గ్రామంలో ఇటీవల మ్యారేజ్ అయినా తుమ్మల రమణయ్య కుమారుడు శ్రీనివాసులు నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించిన టీడీపీ నాయకులు.

# గ్రంథాలయములో కవి సమ్మేళనం సెమినార్ క్విజ్ కాంపిటేషన్....

### గ్రంథాలయ అధికారి. రవీంద్రారెడ్డి...

**సంగం.మేజర్ న్యూస్.** సంగం శాఖ గ్రంథాలయము నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవముల సందర్భముగా నాల్గవ రోజు కవి సమ్మేళనం సెమినార్ క్విజ్ కాంపిటేషన్ శుక్రవారం గ్రంథాలయ అధికారి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కవుల యొక్క ప్రత్యేకతను వివరించడమైనది తెలిపారు. మహాభారతమును రచించిన నన్నయ తిక్కన ఎఱ్ర ప్రగడ మరియు రామాయణమును రచించిన వాల్మీకి మహర్షి గురించి ఆంధ్ర మహాభాగవతము రచించిన బమ్మెర పోతన గురించివివరించారు. కవులు వారి యొక్క పాండిత్యాన్ని మనకి అందించి వారు చేసిన మేలు ఎన్నటికీ మరవక మనం కవులను స్మరించుకుంటున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమమునకు విశ్రాంతి గ్రామ పరిపాలనాధికారి కోటు దయాకర్ రెడ్డి విచ్చేసి విద్యార్థులకు తమ గ్రంథాలయ అనుభవాలను వివరించారు. ఈ సందర్భంగా క్విజ్ కాంపిటేషన్ ఏర్పాటు చేసి ఈ క్విజ్



కాంపిటేషన్కు వికాస్ స్కూల్ ఉపాధ్యాయులు నాగరాజు క్విజ్ మాస్టారుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమమునకు సహకరించిన వికాస్ పాఠశాల యాజమాన్యానికి గ్రంథపాలకులకు,ధన్యవాదములు తెలియజేశారు.

# శ్రీశ్రీ గౌర నితాయి రథయాత్ర లో ప్రజలు పాల్గొనండి ఇస్కాన్ గురువులు పిలుపు.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శ్రీశ్రీ గౌరవనీత రథయాత్ర ఎనిమిదో సారి ప్రారంభమవుతుందని శుక్రవారం కావలి అడపాలవీధిలో ఉన్న ఇస్కాన్ ప్రచార కేంద్రం లో పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఇస్కాన్ ప్రచార కేంద్రం వారు మాట్లాడారు, ప్రతి సంవత్సరం ఇస్కాన్ టెంపుల్ వారు నిర్వహిస్తున్న రథయాత్ర లో భాగంగా ఈ సంవత్సరం కూడా ఎనిమిదో సారి ఈ రథయాత్రను ప్రారంభిస్తున్నట్లు ఇస్కాన్ ప్రచార కేంద్రం గురువులు తెలిపారు డిసెంబర్ 16వ తేదీన ఆర్ఎస్ఆర్ కళ్యాణ మండపం నుంచి మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుందని, అక్కడి నుంచి ట్రంకు రోడ్డు ,ఆర్టీసీ బస్టాండు, క్రిస్టియన్ పేట, రైల్వే స్టేషన్ రోడ్డు, ఐదులాన్దర్ల సెంటర్, కృష్ణుడు బొమ్మ సెంటరు, విష్ణాలయం వీధి, ఉదయగిరి బ్రిడ్జి, జంక్షన్లో వి.హెచ్. ఆర్.ఆర్ కళ్యాణమండపం నందు రాత్రి 7 గంటలకు ముగుస్తుందని తెలిపారు. అనంతరం ఇస్కాన్ స్వాములు ముఖ్య అతిథులు అయిన జగన్నాథ్, బలదేవ్ సందేశాన్ని అందిస్తారని తెలిపారు. భక్తులు కావలి చుట్టుపక్కల



గ్రామాలవారు ఈ రథయాత్రలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ టెంపుల్ నెల్లూరు నుంచి గురువులు మరియు కావలి ఇస్కాన్ టెంపుల్ కమిటీ వారైనా నల్లూరి రవికుమార్, మాధవరెడ్డి , రమేష్ రెడ్డి ,లోక్సత్తా మాలకొండ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# చోరీల నివారణ పై ప్రత్యేక దృష్టి.

## - జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర రెడ్డి.

**విడవలూరు మేజర్ న్యూస్.** జిల్లాతో పాటు విడవలూరు మండలంలో జరుగుతున్న వివిధ చోరీల నివారణ పై ప్రత్యేక దృష్టి ఉంచుతున్నట్లు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి అన్నారు సాధారణ తనిఖీలలో భాగంగా విడవలూరు మోడల్ పోలీస్ స్టేషన్ను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి కేసుల వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు నిందితుల అరెస్టు పై ఆరా తీశారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలో బర్రెలు గొర్రెలు దొంగతనాలు జరుగుతున్నాయని వీటి నివారణకు ప్రత్యేక దృష్టి తీసుకుంటున్నట్లు తెలిపారు అలాగే మండలంలో ఎక్కువగా తీర ప్రాంతం ఉండడంతోపాటు మత్స్య సంపద దొరుకుతుందని అలాగే ఆక్వా రంగం కూడా ఎక్కువగా ఉండటం వల్ల చేపలు కూడా దొంగతనం జరిగే అవకాశం ఉన్న కారణంగా అలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని



మండల పోలీసు సిబ్బందికి సూచనలు జారీ చేశామన్నారు అలాగే పెండింగ్లో ఉన్న కేసులు కూడా పరిష్కరించాలని శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరేమని తెలిపారు ఈయన వెంట అడిషనల్ ఎస్పీ హేమవతి డిఎస్పి వీరాంజనేయరెడ్డి కోవూరు సిఐ వెంకటేశ్వర్లు ఎస్ఐ ఆంజనేయులు తదితరులు ఉన్నారు

## రామలింగేశ్వరుని సేవలో ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి.



**విడవలూరు మేజర్ న్యూస్.** మండలంలోని కామాక్షి తాయి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి సన్నిధిలో జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న ఆయన ఆలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చంద్రయ్య అర్చకులు, పాలక మండల్ సభ్యులు పాల్గొన్నారు

## మద్యం షాపు సిబ్బందిపై వేటు.

**విడవలూరు మేజర్ న్యూస్.** మండల కేంద్రమైన విడవలూరు లో ఉన్న ప్రభుత్వం నిర్వహించే మద్యం షాపులో పనిచేస్తున్న ముగ్గురు సిబ్బందిపై వేటు పడింది ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ రామారావు మాట్లాడుతూ మద్యం దుకాణంలో 46వేల రూపాయలు వ్యత్యాసం రావడంతో దీనిపై విచారణ చేపట్టి అందులో పనిచేస్తున్న ముగ్గురు వ్యక్తులపై వేటు వేసినట్లు ఆయన తెలిపారు ఈయన వెంట ఎస్సై రాఘవయ్య లు ఉన్నారు

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



**చిట్టమూరు మేజర్ న్యూస్** నాగుల చవితి పర్వదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో శుక్రవారం చిట్టమూరు మండలంలో పెద్ద ఎత్తున జరుపుకున్నారు. మల్లాం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం,చిట్టమూరు, గుణపాడులలో శివాలయాలతో పాటు ప్రతి గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పూజలు అందుకుంటున్న పుట్టల వద్ద పసుపు,కుంకుమలతో అభిషేకించి,పాలు,నైవేద్యాలు సమర్పించారు.పుట్టల వద్ద మొక్కులు తీర్చుకునేందుకు మహిళలు పోటీపడ్డారు.యువకులు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి,మహిళలకు తోడుగా నిలిచారు.

# సరెండర్ చేయాల్సింది

# జేడీఏను కాదు..పెత్తనం చేసిన మంత్రుల్ని

-అక్రమాలకు పాల్పడిన ఇరిగేషన్ అధికారులను వదిలేసి

నిజాయతీగా ఈ క్రాఫ్ వివరాలు వెల్లడించిన జేడీఏను

సరెండర్ చేయడం బాధాకరం

-సోమశిల పరిధిలో జరిగిన నీటి వృథాతో రూ.2700 కోట్ల

విలువైన 13.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడిని రైతులు

నష్టపోయారు

-నెల్లూరులో మీడియాతో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో

సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** ఈ నష్టానికి జిల్లా మంత్రి, ఇన్ చార్జి మంత్రి, జిల్లా ఉన్నతాధికారులు బాధ్యత వహించాలి. రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలి.నెల్లూరు జిల్లాలో జరిగిన నీటి వృథా, కాలువల్లో పూడిక తీయకుండానే తీసినట్టు చూపి వందల కోట్లు భోంచేసిన వ్యవహారంపై విచారణ జరిపించాలని సీఎం జగన్ రెడ్డికి లేఖ రాస్తున్నా రైతులు, రైతులు అని కోతలు కోసే సీఎం జగన్ రెడ్డి ఈ విషయంలో చర్యలు తీసుకుని అన్నదాతలపై తనకున్న చిత్తశుద్ధి నిరూపించుకోవాలి.వచ్చేది టీడీపీ ప్రభుత్వమే. అక్రమాలకు పాల్పడిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం.మంత్రులు కాకాణి అండ్ అంబటి కలిసి నెల్లూరు జిల్లా 70 ఏళ్ల చరిత్రలో రైతులు తొలిసారిగా మొదటి పంటకు నీటిని వెతుక్కునే పరిస్థితి తెచ్చారు .ఈ ఏడాది రెండో పంట సందర్భంగా 40 టీఎంసీల నీటిని లక్ష ఎకరాలకే వినియోగించారు. అక్కడ 30 టీఎంసీల నీటిని వృథా చేసేశారు .మొదటి పంటలో సోమశిల కింద 15 టీఎంసీలు, మొన్న సీజన్ లో కండలేరు కింద 10 టీఎంసీలు వృథా అయ్యాయి.మొత్తంగా సోమశిల జలాశయం కింద 45 టీఎంసీలు, కండలేరు కింద 10 టీఎంసీలు వృథాగా బురదలో కలిసిపోయాయి.ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు సోమశిల నుంచి 43 టీఎంసీల నీటిని అధికారికంగా వదిలారు .అంబటి రాంబాబు పర్యవేక్షణలోని ఇరిగేషన్ అధికారులేమో 3.11 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చామని చెబుతున్నారు.కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యవేక్షణలోని వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం జిల్లాలో 97 వేల ఎకరాల పంట మాత్రమే పండించారని వివరాలు వెల్లడించారు.సీఎం జగన్ రెడ్డి సొంత పత్రికలో మాత్రం 1.05 లక్షల ఎకరాల్లో రెండో పంట పండించారని అక్టోబర్ 2వ తేదీన రాశారు.నీటి వృథాపై ఐఏబీ సమావేశంలో పరువు పోగొట్టుకుని, రైతులు, ఎమ్మెల్యేల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి దిష్టిబొమ్మ మాదిరిగా కూర్చుండిపోయారు.చివరకు జిల్లా వ్యవసాయ అధికారిని బలిచేశారు. ఇరిగేషన్ అధికారుల మాదిరిగా తప్పుడు లెక్కలు ఇవ్వలేదని ఆయనను సరెండర్ చేసి యుద్ధప్రాతిపదికన రిలీవ్ చేసేశారు .వ్యవసాయ శాఖ మంత్రిని సరెండర్ చేయాల్సిందిపోయి జేడీఏను సరెండర్ చేయడం దురదృష్టకరం .ఇరిగేషన్ శాఖలోని అన్ని విభాగాల కింద పనులు చేసినట్టు చూసి రూ.1500 కోట్లు తినేశారు. 45 టీఎంసీల నీటిని బురదపాల్జేశారు 2002లో అందుబాటులో ఉన్న 13.47 టీఎంసీల నీటితో అప్పటి కలెక్టర్ అనంతరామ్ సహకారంతో అన్ని శాఖల అధికారులను నేను సమన్వయం చేసుకుని ఆరుతడులతో పంటల్ని కాపాడాం. ప్రస్తుతం వృథా అయిన 45 టీఎంసీల నీటితో 4.50 లక్షల ఎకరాల్లో పంట పండించే అవకాశం ఉండేదిజిల్లాలో ఎకరాకు మూడు టన్నులకు పైగా ధాన్యం దిగుబడి వస్తుంది. 4.50 లక్షల ఎకరాలకు సంబంధించి 13 లక్షల 50 వేల టన్నుల పంట దిగుబడిని రైతులు నష్టపోయారు.టన్నుకు రూ.20 వేలు కనీస మద్దతు ధర లెక్కన రూ.2700 కోట్ల ధాన్యం ఉత్పత్తిని కోల్పోయారు.రైతులు కోల్పోతున్న మొత్తాన్ని నష్టపరిహారంగా ప్రభుత్వమే చెల్లించాలి.తప్పుడు లెక్కలు ఇచ్చిన వ్యవసాయ అధికారులపైన, పెత్తనం చేసిన కాకాణి గోవర్ధన్ రెడ్డిపైన, కాలువల్లో పూడిక తీయకుండానే తీసినట్టు చూపి కోట్లు భోంచేసిన మంత్రులు, ఎమ్మెల్యేలపైనా, 220 మంది లస్కర్లకు మూడేళ్లుగా జీతాలు ఇవ్వనివారిపైనా చర్యలు తీసుకోకుండా జేడీఏను సరెండర్ చేయడం విడ్డూరంగా ఉంది.

# వైసీపీ ప్రభుత్వ పాలన లో బీసీ కార్పోరేషన్ నిర్వీర్యం

# కాగా బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళాయి.

బీసీ లకు మంచి చేయాలనే తపన ఉన్న నాయకుడు

చంద్రబాబు...నెల్లూరు నడి బొడ్డున బీసీ భవన్

నిర్మాణానికి కృషి చేసిన ఘనుడు చంద్రబాబు.

బీసీ భవన్ నిర్మాణం కొనసాగించకపోగా బీసీ భవన్

శిలాఫలకాలను ధ్వంసం చేసి చేతులు దులుపుకున్న

అనిల్ కుమార్..



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** బీసీ ల సంక్షేమం, అభివృద్ధి పై జగన్ రెడ్డి కి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా టీడీపీ ప్రభుత్వ హయాంలో వారికి అందిన పథకాలు, జరిగిన అభివృద్ధి ని కొనసాగించాలి. బీద రవిచంద్ర యాదవ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి "బీసీలకు ప్రభుత్వ నమ్మకద్రోహంపై ఐక్య పోరాటం" నినాదం తో నెల్లూరు మిని బైపాస్ రోడ్డు, మహేశ్వరి- పరమేశ్వరి కళ్యాణ మండపం నందు కుల సంఘాలు, ప్రజా సంఘాలు, అఖిలపక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లడుతూ......టిడిపి అందించిన ప్రోత్సాహం వల్లనే సుదీర్ఘకాలం నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్నాను. నిమ్మల కిష్టప్పగారు, నరసింహయాదవ్ వంటి బీసీ నేతలకు సైతం టిడిపి ప్రోత్సహించి అవకాశాలను ఇచ్చింది.బలహీనవర్గాలకు మేలు చేయాలన్న ఆలోచనతోనే చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా బీసీ భవన్లు నిర్మించారు. బీసీ ల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుపరచి బీసీ లు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కృషి చేశారు. బీసీ లకు మంచి చేయాలనే మనసు.. చేసే తపన ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు. ఆయన అండతోనే మన జిల్లాకు బీసీ భవన్ సాధించుకున్నాం. నెల్లూరు నుంచి మంత్రి అయిన అనిల్ కుమార్ జిల్లాలో బీసీ భవన్ ను నిర్మించలేకపోయారు. గొప్ప శాఖకు మంత్రిగా ఉండి కూడా ఆయన వల్ల జిల్లాకు, బీసీ వర్గాలకు ఒరిగిందేమీ లేదు. తాను నిర్మించకపోగా చంద్రబాబునాయుడు నగరం నడిబొడ్డులో నిర్మించ తలపెట్టిన బీసీ భవన్ శిలాఫలకాల్ని దగ్గరుండి పగలగొట్టించారు అనిల్ కుమార్. నాలుగున్నరేళ్లలో నెల్లూరులో బీసీ భవన్ ను నిర్మించలేని అసమర్థుడు జగన్ రెడ్డి. బీసీలకు సమస్యలు ఎదురైనా, ఏమైనా అడిగినా పట్టించుకునే నాథుడు ఈ ప్రభుత్వంలో ఒక్కడూ లేడు.బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లిస్తే నాలుగేళ్లలో ఒక్కరూ మాట్లాడలేదు. రూ.75 వేలకోట్ల బీసీ నిధులు దారిమళ్లిస్తే ఒక్క బీసీ మంత్రి కూడా నోరెత్తలేదు. జ్యుడిషియరీ వ్యవస్థలో కూడా బీసీలకు తగిన అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం. పార్టీలోనే రిజర్వేషన్లు పెట్టి కొన్ని బీసీ కులాలను చట్టసభలకు పంపాలని, నామినేటెడ్ పదవుల్లో కూడా తెలుగుదేశం పార్టీ అన్ని బీసీ వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. జగన్ పాలనలో దళితులు, బీసీలు, మైనారిటీలే ఎక్కువగా బాధింపపడుతున్నారు.

## ఆదాలను కలిసిన

## అగ్రికల్చర్ జెడి సత్యవాణి



**నెల్లూరు, మేజర్ న్యూస్** నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ ఆదాల ప్రభాకర్ రెడ్డిని వ్యవసాయ శాఖ జెడి పి సత్యవాణి శుక్రవారం ఆదాల నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆమె ఆదాలతో భేటీ అయ్యారు. ఆమె వెంట వ్యవసాయ శాఖ ఏవో( టెక్నికల్) సిహెచ్ సుబ్బాయమ్మ తదితరులు ఉన్నారు.

## కాపు సంక్షేమ సేన నెల్లూరు జిల్లా

## ప్రధాన కార్యదర్శిగా కొణిదల సందీప్



**నెల్లూరు మేజర్ న్యూస్** కాపు సంక్షేమ శాఖ వ్యవస్థాపక అధ్యక్షులు హరి రామ జోగయ్య సూచనల మేరకు జిల్లా అధ్యక్షుడు సుధా మాధవ్ నియమిస్తూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ద్వారా నియామక పత్రాన్ని అందజేశారు.జనసేన పార్టీకి మద్దతుగా నిలుస్తూ రానున్న రోజుల్లో యువతకు విద్యా,ఉద్యోగ,ఉపాధి అవకాశాల పై అవగాహన కల్పించేందుకు సదస్సులు కాపు సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటు చేయటం వంటి అనేక సామాజిక కార్యక్రమాలు ద్వారా తన వంతు సహాయకారిగా నిలుస్తానని సందీప్ తెలిపారు. సందీప్ కావలి పట్టణ వాస్తవాలు కావడంతో కాపు సంక్షేమ శాఖ కావలి నియోజకవర్గం అధ్యక్షులు సాదు శ్రీధర్ కావాలి నుంచి జనసేన, కే ఎస్ ఎస్ నాయకులు వెంగల శెట్టి కళ్యాణి,పొబ్బా సాయి తదితరులు పాల్గొన్నారు...

## ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో

## ఘనంగా రావు శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు...



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్..** నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో 20 డివిజన్ ఇంచార్జి, ఇ రుకల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇంచార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి రావు శ్రీనివాసరావుకు కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రావు శ్రీనివాసరావు ఇ లాంటి జన్మదినం వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని శ్రీనివాసరావుకు హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు